రక్తదానం చేయడంలో యువత ముందుండాలి

● ఏసీపీ రవికిరణ్‌రెడ్డి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసీపీ రవికిరణ్‌రెడ్డి

భువనగిరి అర్బన్, జూన్ 24 : ఆపదలో ఉన్నవారి కోసం రక్తదానం చేయడంలో యువత ముందుండాలని భువనగిరి ఏసీపీ రవి కిరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలోని వివేరా హోటల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యుడు మహేందర్‌రెడ్డి, రోటరీక్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు పక్కీరు కొండల్‌రెడ్డి, హనీఫ్, డైరెక్టర్లు రాంబాయి, ప్రభాకర్‌రెడ్డి, జంపాల అంజయ్య, రాజిరెడ్డి, చంద్రశేఖర్, రోటరీ క్లబ్ సభ్యులు జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి, ఎంపల్ల బుచ్చిరెడ్డి, ఎల్లంకి పురుశోత్తంరెడ్డి, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

పోచంపల్లి బ్యాంక్ అభివృద్ధికి కృషి

● బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్

బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి, జూన్ 24 : పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తానని బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని బ్యాంక్‌లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల క్రితం వ్యాపారుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ నేడు 10 బ్రాంచ్‌లతో సేవలు అందిస్తుందన్నారు. భవిష్యత్‌లో 30 బ్రాంచ్‌లకు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తనకు వచ్చే గౌరవ వేతనాన్ని పేద ప్రజల విద్యా, వైద్యం కోసం తడక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖర్చు చేస్తామన్నారు. బ్యాంక్ ఖాతాదారులను వాటాదారులుగా చేర్చుకునేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు నాయకులు, వ్యాపారస్తులు, చేనేత కార్మికులు చైర్మన్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ సీతాశ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరిశంకర్, సూరపల్లి రమేశ్, కర్నాటి బాలసుబ్రమణ్యం, రాపోలు వేణు, కొండమడుగు ఎల్ల స్వామి, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ , నాయకులు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బీబీనగర్, జూన్ 24 : మండలంలోని వెంకిర్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998 –1999 టెన్త్‌క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం గ్రామంలోని ఫంక్షన్‌హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు మహేశ్, కృష్ణ, మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, ఆనంద్‌రెడ్డి, రాజుసాగర్, బస్వరాజ్, మల్లేశ్, శ్రీను, కిషన్ పాల్గొన్నారు.

ఘనంగా గౌస్‌కొండ గ్రామ ఉర్సు

ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న స్థానికులు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 24 : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో సోమవారం ముస్లింలు ఉర్సు పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గంధం ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు మహ్మద్ అలీ, ఇబ్రహీం, అక్బర్, అస్గర్, రహీం, షరీఫ్, నాయకులు గొంగిడి వెంకట్‌రెడ్డి, నాంపల్లి రాంరెడ్డి, మునుకుంట్ల నరేశ్, తాశ్వన్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

కురుమలు రాజకీయంగా చైతన్యవంతులవ్వాలి

● మాజీ సర్పంచ్ శ్రీనివాస్

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, జూన్ 24 : కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత చైతన్యవంతం కావాలని చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సోమవారం మండలంలోని చందుపట్ల గ్రామంలోని బీరప్ప ఆలయ ఆవరణంలో నిర్వహించిన కురుమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కింది స్థాయి నుంచి కష్టపడి రాజకీయంగా ఎదిగిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సమావేశంలో పెద్ద కురుమ సుబ్బూరు బీరప్ప, కురుమ సంఘం అధ్యక్షుడు సుబ్బూరు జహంగీర్, నాయకులు చిన్నం బీరప్ప, కంకల ఐలయ్య, సాయిలు, సుబ్బూరు పాండు, బచ్చు శ్రీనివాస్, తోట కూర మల్లయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ సుధాహేమేందర్‌గౌడ్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధ, పక్కన కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జూన్24: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది, వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా విషయంలో జాగ్రత్త వహించాలని, వీధి దీపాలు చెడిపోతే ఎప్పటికప్పుడు బాగు చేయాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

వీరవెల్లి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ వైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, జూన్ 24 : గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సూచించారు. మండలంలోని వీరవెల్లి, వడపర్తి గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రాల భవనాల పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అందాలనే సంకల్పంతో ఆరోగ్య ఉపకేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు కంచి లలితామల్లయ్య, ఉడుత శారదాఆంజనేయులు, అధికారులు, వైద్యసిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

జిల్లాపరిషత్ కార్యాలయంలో కారుణ్య నియామకం కింద సంగిశెట్టి దీపక్‌ను బీబీనగర్‌లో ఎంపీడీఓ కార్యాలయ సబార్డినేట్‌గా నియామక ఉత్తర్వులను సోమవారం జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్. శోభారాణి, డిప్యూటీ సీఈఓ డి. విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి చేయూత

పాఠశాలకు విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థి సుదర్శన్

మోత్కూరు, జూన్ 24: మోత్కూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి రాపోలు సుదర్శన్ సోమవారం పాఠశాలకు రూ. లక్ష విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి శేషాద్రి జ్ఞాపకార్థం పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూంలకు గ్రిల్ డోర్స్ ఏర్పాటు కోసం విరాళం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కోళ్ల ఫాం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని వినతి

కార్యదర్శికి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

మోత్కూరు, జూన్ 24: మండలంలోని పనకబండలో ఏర్పాటు చేసిన కోళ్ల ఫాంల ద్వారా వస్తున్న దుర్వాసనతో తాము ఇబ్బందులు పడుతున్నామని, వాటి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు వినతిపత్రం అందించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు బత్తిని తిరుమలేశ్, సుదగాని పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువు మట్టి తరలిస్తున వారిపై చర్యలు తీసుకోవాలి

● సీపీఎం మండల కార్యదర్శి శ్రీశైలం

బొమ్మలరామారం, జూన్ 24 : మర్యాల గ్రామంలోని ఈదుల చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం ఈదుల చెరువు వద్ద మట్టిని తవ్విన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు నుంచి మట్టిని అక్రమంగా తరలించడం వల్ల మత్స్య కార్మికులకు భవిష్యత్తులో తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐదు ఫీట్ల లోతుకు మట్టిని తవ్వి అక్రమంగా తరలించి ఇటుక బట్టీల వారికి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేశెట్టి సత్యనారాయణ, దేవేందర్, మధు, కొమురయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడు రాంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న క్లబ్ బాధ్యులు

చౌటుప్పల్ రూరల్, జూన్24 : లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ కొత్త కమిటీని సోమవారం క్లబ్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొసనం రాంరెడ్డి, కార్యదర్శిగా తిరందాసు జగన్, ఎండీ అథహర్‌పాషాను ఎన్నుకున్నారు. వారితో జీఏటీ ఏరియా లీడర్‌గా జగిని భీమయ్య, జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సతీశ్‌కుమార్, నాగమణిరెడ్డి, బాచిపల్లి రవీందర్‌రావు, ఆమాచి రాజలింగం, దాచేపల్లి ప్రకాశ్, జెల్లా దశరథ, నాంపల్లి రమేశ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని వినతి

మోటకొండూర్, జూన్ 24 : మండలంలోని అమ్మనబోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన ఆదిజాంబవ సంఘం సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు వినతిపత్రం అందించారు. గ్రామంలో ఆసరా పింఛన్లు ఇచ్చే సమయంలో పంచాయతీ కార్యదర్శి అక్కడికి వచ్చి ఇంటిపన్ను, నల్లా బిల్లులు అంటూ ఫించన్‌దారుల నుంచి బలవంతంగా డబ్బులు తీసుకుంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం సభ్యులు బైరపాక స్వామి, క్యాసగళ్ల స్వామి, చంద్రశేఖర్, కరుణాకర్, శ్రీకాంత్ ఉన్నారు.

రోడ్డుపై గుంతలను వెంటనే పూడ్చాలి : సీపీఎం

రామన్నపేట, జూన్ 24 : మండలంలోని మునిపంపుల గ్రామంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లపై ఏర్పడిన గుంతలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గుంతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తొల్పునూరి శ్రీనివాస్, జనపాల అండాలు, తాళ్లపల్లి జితేందర్, చంద్రశేఖర్, జోగుల శ్రీనివాస్, ఉండ్రాతి నర్సింహ, ఎండీ మైనొద్దీన్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థ సీజ్

చౌటుప్పల్ రూరల్, జూన్ 24 : చౌటుప్పల్‌లో ఉన్న శ్రీచైతన్య విద్యాసంస్థను సోమవారం మండల విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా విద్యా సంస్థను నిర్వహిస్తూ, పుస్తకాలు, ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని బీసీ సంఘం నాయకులు పాఠశాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం డీఈఓ నారాయణరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఎంఈఓ నాగేశ్వర్‌రెడ్డి పాఠశాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కొండె కొటీశ్వరి, కట్ట నాగరాజు, సురేందర్, విష్ణుమూర్తి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, జూన్ 24 : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన షేక్ ఫాతిమాబీ ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ సోమవారం ఫాతిమాబీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తి చేయాలని వినతి

బీబీనగర్, జూన్ 24 : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ హనుమంత్ కె. జెండగేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు కాగా స్లాబ్ వరకు పనులు చేపట్టి ఆ తర్వాత వదిలేశారన్నారు. పనులు ఆగిపోయి ఏడు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు రాక పోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి భవన పనులు పూర్తి చేయించాలని కోరారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బీబీనగర్, జూన్ 24 : మండలంలోని రంగాపురానికి చెందిన తుమ్మల నరేందర్ రెడ్డి(51) సోమవారం రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నరేందర్‌రెడ్డి కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. దాంతో జీవితంపై విరక్తి చెంది ఉదయం 10:30 గంటల సమయంలో 225/28 మైలు రాయి వద్ద గుర్తు తెలియని రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలాన్ని రైల్వే పోలీసులు సందర్శించి కేసు నమోదు చేశారు.

చీమలకొండూరులో యువకుడు..

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల మహేశ్(23) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ ఎస్ఐ వి. సంతోశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పల్లెర్ల మహేశ్ కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. దానికి తోడు కుటుంబ కలహాలు చోటు చేసుకోవడంతో జీవితంపై విరక్తి చెంది తన పొలం వద్ద పురుగులమందు తాగి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు భువనగిరి జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

27న పీఏసీఎస్ సమావేశం

ఆత్మకూరు(ఎం), జూన్24 : ఈ నెల 27న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంఘం డైరెక్టర్లు, రైతులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

మల్లెగూడెం పాల సొసైటీ చైర్మన్‌గా బాలరాజురెడ్డి

రాజాపేట, జూన్ 24 : మండలంలోని మల్లెగూడెం పాల సొసైటీ చైర్మన్‌గా జెన్నపల్లి బాలరాజురెడ్డి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా మాలి మాధవరెడ్డి, గొడుగు రాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గొడుగు రాజు, డైరెక్టర్లు గొట్టం రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, పెద్ద కిష్టయ్య, జంహంగీర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణం

స్పటికలింగేశ్వరుడికి అభిషేకం నిర్వహిస్తున్న పురోహితుడు

యాదగిరిగుట్ట, జూన్24: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో సోమవారం స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహహోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవసేవ జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతును నిర్వహించారు. తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు సువర్ణపుష్పార్చన జరిపించారు. అనుబంధ రామలింగేశ్వరస్వామి ప్రధానాలయంలో పరమశివుడు, స్పటికలింగేశ్వరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. స్వామివారి ఖజానాకు రూ. 23,37,443 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సృజనాత్మకతతో కూడిన విద్య

● ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ

అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ

ఆలేరురూరల్, జూన్24 : జాతీయ నూతన విద్యా విధానాన్ని అనుసరించి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సృజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తున్నట్లు సీడీపీఓ చంద్రకళ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ సిబ్బందికి జాతీయ నూతన విద్యావిధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆట పాటల ద్వారా చిన్నారులకు చదువు చెప్పే విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు ఉమ, జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమారాణి, అండాలు పాల్గొన్నారు.

మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించాలి

● మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం

పీర్లకొట్టం పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీశైలం

చౌటుప్పలరూరల్, జూన్24 : మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం అన్నారు. పట్టణంలోని పీర్లకొట్టం మరమ్మతు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. తన సొంత ఖర్చులతో పీర్లకొట్టం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అనమోని గొవిందరాజు, బత్తుల లక్ష్మయ్య, ఉడుగు మల్లేశం, చింతకింది అంజయ్య, ఎండీ బాబ, పల్సం శ్రీను, మారుపాక శంకరయ్య, మునుకుంట్ల ఎల్లయ్య, బొడ్డు అంజిరెడ్డి, మలిగె లింగస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్లకు మంత్రి పదవి రావాలని పొర్లుదండాలు

యాదగిరిగుట్ట, జూన్24: రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి దక్కాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమవారం యాదగిరిగుట్ట ఆలయంపై పొర్లుదండాలు పెట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మనస్సు మార్చి బీసీ వర్గానికి చెందిన అయిలయ్యకు మంత్రి పదవికి కట్టబెట్టేలా చూడాని కోరుతూ స్వామివారికి మొక్కుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కోల మణికంఠగౌడ్, కోటగిరి స్వామిగౌడ్, తాళ్లగూడెం యూత్ అధ్యక్షుడు రుద్రబోయిన ఉదయ్‌గౌడ్, యాదగిరిగుట్ట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుండె సిద్దులు, కోల మల్లేశ్‌గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, చొల్లేరు గ్రామశాఖ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాస్, బత్తిని సాయికుమార్ పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం అడ్మిషన్లకు దరఖాస్తులు

భువనగిరి కలెక్టరేట్, జూన్24: జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఇంగ్లిష్ మీడియంలో 5వ తరగతి(రెసిడెన్షియల్)లో చేరేందుకు ఎస్సీ విద్యార్థుల నుంచి రెండో దఫా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సోమవారం ఒక ప్రకటన తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి రూ.2 లక్షలలోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు రేషన్ కార్డు, పుట్టినతేదీ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో ఈ నెల 28లోగా తరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

బీబీనగర్, జూన్ 24 : భువనగిరి మండలంలోని పచ్చర్ల బోడు తండా, బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామాల్లో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్న స్థావరాలపై సోమవారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సోదాలలో 10 లీటర్ల నాటుసారా, 216 కిలోల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సారాయి తయారు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సోదాల్లో డీటీఎఫ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, ఎస్ఐలు గణేశ్, శ్రీకాంత్, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

మోత్కూరు, జూన్ 24: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి ఎదుగాలని మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై, వాటిప